

బెట్టింగ్‌కు పాల్పడితే చర్యలు : ఎస్పీ



ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్ హెచ్చరించారు. ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ 2023 నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బందాలను ఏర్పాటు చేసి విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెంచామని ఎస్పీ తెలిపారు. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. ఏపీ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని తన మొబైల్ నెంబర్ 9440796800 కు సమాచారం ఇవ్వాలన్నారు.

సాగుబడి తగ్గుతోంది..!


పంటలేక బీడుగా ఉన్న పొలం

సంవత్సరం	సాధారణ సాగు	సాగైంది (లక్షల ఎకరాల్లో)
2014	20.78	17.16
2015	20.65	15.23
2016	20.52	18.95
2017	19.79	15.08
2018	18.45	14.90
2019	17.49	14.21
2020	16.80	15.68
2021	16.80	15.83
2022	16.12	16.75
2023	16.16	9.23

◆ 18 లక్షల ఎకరాల నుంచి 15 లక్షలకు తగ్గుదల

◆ ఈ ఏడాది పది లక్షల్లోపే

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నిత్యం కరువుతో పోరాటం సాగించే 'అనంత' రైతుల్లో సాగుపై ఆసక్తి తగ్గుతోంది. క్రమక్రమంగా జిల్లాలో సాగు విస్తీర్ణం పడిపోతోంది. ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యేవి. అటువంటిది క్రమంగా తగ్గుతూ 15 లక్షల ఎకరాల్లోపుకు పడిపోయింది. 2014 సంవత్సరంలో 17.16 లక్షల ఎకరాలుండే సాగు విస్తీర్ణం తగ్గుతూ ఈ ఏడాది 9.23 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగైంది. ఒకప్పుడు జిల్లాలో 23 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యేవి. క్రమంగా తగ్గుతూ వస్తుండటం గమనార్హం.

మరింతగా పడిపోయిన వేరుశనగ

ఉమ్మడి జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిపోతుండగా ప్రధాన పంట అయిన వేరుశనగ మరింత అధికంగా పడిపోతోంది. సాగునీటి వసతి తక్కువగానున్న ఈ ప్రాంతంలో వర్షాధారం కింద అత్యధికంగా సాగయ్యేది వేరుశనగ పంటయే. ఈ దశబ్దాకాలంలో మరింత ఎక్కువగా సాగుపడిపోయింది. ఒకప్పుడు సాధారణ సాగులో 23 లక్షల ఎకరాలవుతుంటే 18 లక్షల ఎకరాల్లో వేరుశనగ పంట సాగయ్యేది. ఈ ఏడాది ఆరు లక్షల ఎకరాల్లోపే పడిపోయింది. వేరుశనగ స్థానంలో కొంత వరకు ఆముదం, పత్తి పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. వరుస కరువులు, పెట్టిన పెట్టుబడులు కూడా సరిగా రాకపోవడంతో రైతులు ఆ పంటపై ఆసక్తిని తగ్గించుకుంటుపోతున్నారు. ప్రభుత్వ ప్రోత్సహకాలు కరువవుతున్నాయి.

ప్రభుత్వ సహకారం కరువు

రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే పాలకులు నిత్యం కరువుతో పోరాడే రైతులకు ఆదుకునే చర్యలేవి ఉండటం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేరుశనగ సాగుపై పెరుగుతున్న పెట్టుబడికి తగ్గట్టు గిట్టుబాటు ధర ఉండటం లేదు. వర్షాభావంతో పంటనష్టపోతే సరైన బీమా సౌకర్యం కూడా లేదు. వాతావరణ బీమా ఉన్నప్పటికీ నష్టానికి తగ్గట్టు పరిహారం రావడం లేదు. మరోవైపు ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్సిడీ సైతం రాని పరిస్థితి నెలకొంది. బీమా విధానంలో మార్పులు తీసుకురావాలని రైతు సంఘాలు ఒకవైపు డిమాండ్ చేస్తున్నా పట్టించుకునే వారు లేరు.

ఆయకట్టు అంచనా తప్పుతోందా .?

◆ 26.828 టిఎంసిలనుకుంటే 16.097 టిఎంసిలే ◆ టిబి డ్యామ్‌లో పడిపోయిన నీటి లభ్యత

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనుకున్నది ఒక్కటయితే... అయింది మరొకటి అన్నట్టుగా మారింది. జిల్లా సాగునీటి లభ్యత అంచనాలకు తప్పింది. తుంగభద్ర డ్యామ్‌కు అనుకున్నంత నీటి లభ్యత లేకపోవడంతో ముందు అనుకున్నంత నీరు జిల్లాకు వచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రభావం ఆయకట్టుపై తీవ్రంగా పడే సూచనలు కనిపిస్తున్నాయి. ముందు అంచనా ప్రకారం తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 26.828 టిఎంసిల నీరు లభిస్తుందని అంచనా వేశారు. ప్రస్తుతమున్న పరిస్థితులను తుంగభద్ర బోర్డు అధికారులు గురువారం అంచనా వేశారు. తుంగభద్ర డ్యామ్‌లో జరిగిన సమావేశంలో తుంగభద్ర డ్యామ్ ఎస్ఇ శ్రీకాంత్‌రెడ్డి, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఎస్ఇ రాజశేఖర్, లోకలేజేషన్ ఇఇ ఎంవి.రమణారెడ్డి, ఎల్ఎల్‌సి ఇఇ నీలకంఠారెడ్డి పాల్గొన్నారు. సెప్టంబరు మంచి వర్షాలొస్తే నీరు పుష్కలంగా వస్తుందని భావించారు. కాని ఆశించినంత వర్షాలు రాలేదు. దీంతో నీటి లభ్యత పూర్తిగా పడిపోయింది. ముందుగా వస్తుందని వేసుకున్న అంచనా ప్రకారం 26.828 టిఎంసిలకుగానూ 16.097 టిఎంసిలు మాత్రమే ఈ ఏడాది కేటాయింపులకు పరిమితం చేశారు. ఇందులో ఇప్పటికే 8.55 టిఎంసిలు జిల్లాకు చేరింది. మిగిలిన 7.547 టిఎంసిలు రావాల్సి ఉంది.



ఆయకట్టు ప్రశ్నార్థకం

ముందు అంచనా ప్రకారం పది టిఎంసిలు సాగునీటికి, 16 టిఎంసిలు ఆయకట్టుకు అని సాగునీటి సలహామండలి సమావేశంలో తీర్మానించారు. మారిన అంచనాల ప్రకారం 16 టిఎంసిలే వస్తే ఇది తాగునీటికి కూడా సరిపోయే పరిస్థితి ఉండదు. ఎందుకంటే 16 టిఎంసిల్లో ప్రవాహ నష్టంపోనూ పది టిఎంసిల మిగులు మాత్రమే ఉంటుంది. ఈ పది టిఎంసిలు తాగునీటి అవసరాలకు వినియోగిస్తే, ఇక సాగునీరు పూర్తిగా ప్రశ్నార్థకం కానుంది. ముందు అంచనా ప్రకారమైతే 11 టిఎంసిలు సాగునీటికి కేటాయించి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్నది అంచనా. కాని సాగునీటికి వచ్చే నీరు వాడితే తాగునీటి అవసరాలకు కొరత ఏర్పడనుంది. ప్రాధాన్యత క్రమంలో తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చే అకాశమున్నందున ఆయకట్టు పూర్తిగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

ఐటిఐ కళాశాల ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ ఐటిఐ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శివ, తరిమెల గిరి తెలిపారు. గురువారం అనంతపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐటిఐ కళాశాల ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా అఖిల్, అధ్యక్షుడుగా నవీన్, గర్ల్స్ కమిటీ కన్వీనర్‌గా రేణుక భాయి, అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్య, విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాటం సాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రవీణ్, సాంబ, శ్రీధర్, మహమ్మద్, నగేష్, రవి, భాస్కర్, భాను ప్రకాష్, స్వాతి, సుస్మిత, జ్యోత్స్న పాల్గొన్నారు.

9 వరకు ఈ క్రాప్ నమోదుకు గడువు

ప్రజాశక్తి-అనంతపురం

ఈ నెల 9 వరకు ఈ క్రాప్ నమోదుకు గడువు పెంచుతూ రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ హరికిరణ్ గురువారం ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆయన జిల్లాలోని వ్యవసాయ అధికారులతో ఖరీఫ్ 2023 ఈ క్రాప్ నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ -పంట నమోదు ఈ- కేవైసీ మరియు ఇతర వెరిఫికేషన్‌కు సంబంధించిన విషయాలపై సమీక్షించారు. ఈ క్రాప్ నమోదుకు ఈ నెల 9వ తేదీ వరకు సమయం ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ, ఎడిఎలు ఎం.రవి, పద్మజ, లక్ష్మణ, ఎల్లప్ప, గురుమూర్తి, సాంకేతిక వ్యవసాయ అధికారులు బాలా నాయక్, రాకేష్ నాయక్, వెంకట కుమార్ పాల్గొన్నారు.

పుస్తకాలు భవిష్యత్తుకు సోపానాలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పుస్తకాలు విద్యార్థుల భవిష్యత్తుకి సోపానాలుగా ఉపయోగపడతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమా మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఎస్.కె.సి సేవా సమితి ఆధ్వర్యంలో కె.ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో రూ.50 వేలు విలువైన ఎంసెట్, నీట్, ఆల్ ఇన్ వన్ పుస్తకాలతో ఏర్పాటు చేసిన మినీ లైబ్రరీని ఉమా మోహనరెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెసి సేవా సమితి అధ్యక్షులు ఎన్.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎన్.కమలనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, లైబ్రేరియన్ లక్ష్మీదేవి, తోట నాగరాజు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో ప్రజాశక్తి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హిందూపురం విలేకరి షబ్బీర్ ఆధ్వర్యంలో ఎస్‌డిజిఎస్ డిగ్రీ, ఎంబిఎ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్, కళాశాల అధ్యక్షులు రేవురి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ ప్రజాశక్తి వాస్తవాలను వార్తల ద్వారా బయటకు తెలియజేడమే కాకుండా ఇలా ప్రజలకు ఉపయోగపడే రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాదాలు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రజల కోసం పనిచేసే పత్రిక అన్నారు. రక్తదానం లాంటి సామాజిక కార్యక్రమాల్లో కూడా తమవంతు పాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతపురం పలువురు అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్, సెక్రటరీ బైసాని రాంప్రసాద్, టిప్పుసుల్తాన్ రక్తదాన జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, ప్రజాశక్తి జిల్లా ఇన్‌ఛార్జి మురళి పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ఎస్‌డిజిఎస్ కళాశాల కరెస్పాండెంట్, సెక్రటరీ బైసాని రాంప్రసాద్

జగన్ పాలనలో రాయలసీమకు అన్యాయం

మాజీ మంత్రి కాలవశ్రీనివాసులు


కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీ మంత్రి కాలవశ్రీనివాసులు అన్నారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు కాపాడటంలో, రాయలసీమ నీటి హక్కుల పరిరక్షణలో ముఖ్యమంత్రి ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్‌రెడ్డి అసమర్థ కారణంగా, లాలూచి కారణంగా, కేసుల నుంచి బయటకు పడటానికి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను తాకట్టు పెట్టడంతో రాయలసీమ తీవ్రంగా నష్టపోతోందన్నారు. కృష్ణ జలాల పున్నపంపిణీకి కేంద్ర ఆమోద ముద్ర వేసిందన్నారు. ఇది పూర్తిగా జగన్‌రెడ్డి వైఫల్యం అవుతుందన్నారు. బ్రిజేష్ కుమార్ తీర్పులోని అంశాలు నవ్యాంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నష్టం జరిగే ప్రమాదం ఏర్పడిందన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2015లో ట్రిబ్యూనల్‌కు లేఖ రాశారన్నారు. గాలేరు నగరి, నెట్యంపాడు, శ్రీశైలం, ఆధారంగా మిగులు జలాల ఆధారిత ప్రాజెక్టులకు దేనికి కూడా హక్కులు కోరబోమని లేఖ ఇచ్చి రాయలసీమ భవిష్యత్తుకు రాజశేఖర్‌రెడ్డి మరణశాషనం రాస్తే, జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ హక్కులను బెంగళూరులో ఉండే తన ఆస్తులను కాపాడుకోవడానికి, విచ్చలవిడిగా ప్రజా ధనాన్ని దోపిడీ చేయడానికి రాయలసీమ హక్కులు కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణ జలాల పున్నపంపిణీ జరిగితే రాయలసీమ ప్రాజెక్టుల భవిష్యత్తును అంధకారం చేయడమే అవుతుందన్నారు. అప్పర్‌భద్ర ద్వారా 173 టిఎంసీల అదనపు జలాలను వాడుకోవడానికి కర్ణాటక ప్రణాళికలు సద్ధం చేసుకుని అమలు చేస్తోందన్నారు. తన స్వార్థం కోసం రాష్ట్ర భవిష్యత్తును జగన్ తాకట్టు పెడుతున్న కారణంగా రాయలసీమ తీవ్రంగా నష్టపోతోందన్నారు. ఇప్పటికైనా నోరు విప్పి కేంద్రాన్ని రాష్ట్ర నీటి వాటాపై ప్రశ్నించాలని హితవు పలికారు.

జెఎన్‌టియుకు ఐఎస్ఒ సర్టిఫికెట్

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జెఎన్‌టియుకు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ డైజేషన్(ఐఎస్ఒ) సర్టిఫికెట్ లభించిందని విసి రంగ జనార్ధన తెలిపారు. గురువారం స్థానిక వర్సిటీ పరిపాలన భవనం కాన్ఫరెన్స్ హాల్‌లో సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఒ సర్టిఫికెట్ రావడం అభినందనీయం అన్నారు. ఈ నాణ్యత ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ హైదరాబాద్‌కు చెందిన ఆలపాటి శివయ్య మాట్లాడుతూ అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం నాణ్యత ప్రమాణాలను పాటిస్తోందని కితాబు ఇచ్చారు. శివయ్య చేతులమీదగా ఉపకులపతి ఆచార్య జి.రంగ జనార్ధనకు ఐఎస్ఒ సర్టిఫికేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం. విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, యూనివర్సిటీ, డైరెక్టర్లు, జివి.సుబ్బారెడ్డి, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్, ప్రినిపాల్ ఆచార్య యస్‌వి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఐఎస్ఒ సర్టిఫికెట్‌ను అందుకుంటున్న విసి రంగజనార్ధన

ఆర్.భవానీ పరిశోధనలకు పేటెంట్

జెఎన్‌టియు ఉపకులపతి రంగ జనార్ధన

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం అనుబంధ పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ ఆచార్యులు ఆర్.భవానీ పరిశోధనలకు పేటెంట్ లభించింది. ఈ సందర్భంగా జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన, రెక్టార్ ఎంవిజయ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్‌లు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ నూతన అంశాలపై పరిశోధనలు నిర్వహించి పేటెంట్స్ సాధనకు వర్సిటీలోని ప్రతి అధ్యాపకులూ కషి చేయాలని సూచించారు. పేటెంట్ గ్రహీత ఆర్.భవానీ మాట్లాడుతూ తాను 'సిస్టం అండ్ మెథడ్ ఫర్ జనరేటింగ్ హై పవర్ బై యు టిలైజేషన్ ఆఫ్ మినిమల్ ఇన్పుట్ పవర్ అండ్ ప్రెజరైజెడ్ వాటర్' అనే అంశంపై పేటెంట్ లభించిందని చెప్పారు. ఈ పేటెంట్ తనతో పాటు వి.రమేష్‌కు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వి.సుమలత, ఆచార్య జివి.సుబ్బారెడ్డి, ఆచార్య పద్మ సువర్ణ పాల్గొన్నారు.



భవానీని అభినందిస్తున్న విసి రంగజనార్ధన

చంద్రబాబు మెప్పు కోసమే డ్రామాలు

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

చంద్రబాబు నాయుడు మెప్పుకోసమే మాజీ మంత్రి పరిటాల సునీత, ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్‌లు ధర్నాలు, నిరసనల డ్రామాలు ఆడుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం నాడు రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమంలో గృహసారథులు, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ కేసులపై అరెస్ట్ అయిన పరిటాల రవి జైల్లో ఉన్నప్పుడు పరిటాల సునీత ఎప్పుడూ ధర్నాలు చేయలేదన్నారు. ప్రజాధనాన్ని దోచుకున్న కేసులో చంద్రబాబును అరెస్ట్ చేస్తే ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాప్తాడులో పరిటాల సునీతకు, ధర్మవరంలో శ్రీరామ్‌కు టిడిపి అధిష్టానం టికెట్టు ఇవ్వదన్నారు. అందుకే నిరసన డ్రామాలు చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు, పరిటాల సునీత ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. వైసిపి పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన సాగుతోందని చెప్పారు. చంద్రబాబు పెద్దలకు సాయం చేశారు తప్పితే పేదలను పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు నాయుడు అవినీతిని ఎండగడుతూ ఈనెల 8న అనంతపురంలో 'ధర్మ సంకల్ప సభ' పేరుతో భారీ ర్యాలీ చేపడుతున్నామన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సిఐ చిన్నగౌస్ తెలిపారు. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న పివికెకె డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం నాడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దిశ యాప్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్, పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు -అనర్థాలు, లైంగిక వేదింపులు, మహిళా రక్షణ చట్టాలు, 1098, సైబర్ నేరాలు, సోషల్ మీడియా అనర్ధాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మునికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, దిశ క్లస్టర్ రజియా సుల్తానా, మహిళా కానిస్టేబుల్ సరస్వతి పాల్గొన్నారు.



చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ చిన్నగౌస్

సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గార్లదిన్నె

ప్రజలకు సుపరిపాలన అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట్ల, ముకుందాపురం గ్రామాల్లో గురువారం ఆమె జడ్పి ఛైర్మన్ బోయ గిరిజ మ్మ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తున్నామన్నారు. నవరత్నాలుతో సిఎం జగన్ రాష్ట్రంలో నవశకానికి నాంది పలికారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటనారాయణ, సుధాకర్‌రెడ్డి, తహశీల్దార్ ఉషారాణి, ఇఒఆర్‌డి వెంకటలక్ష్మి, మండల కన్వీనర్ నరేందర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవ్యశ్రీ హంతకులను శిక్షించాలి

పుట్లూరు : భవ్యశ్రీని చంపిన వారిని కఠినంగా శిక్షించాలని వడ్డెర సంఘం జిల్లా సెక్రటరీ మంజుల నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల వాల్మీకి, రైతు సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ మోహన్ కుమార్, ఎస్ఐ దిలీప్ కుమార్‌కి వినతి పత్రాలు సమర్పించారు. వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఇంటర్ విద్యార్థిని టి.భవ్యశ్రీని దారుణంగా రేప్ చేసి హత్య చేసిన కిరాతకులకు వెంటనే మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే భవ్యశ్రీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తక్షణమే రూ. 25 లక్షల సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా నాయకులు బ్రహ్మయ్య, గడివి రామాంజనేయులు, రైతు సంఘం నాయకు లు సత్తార్ గోపాల్, శింగనమల నియోజకవర్గ రైతు సంఘం సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, కుళ్లాయప్ప, వడ్డెర సంఘం నాయకులు శ్రీరాములు, రాజు, వెంకటేష్, మల్లికార్జున, సురేష్, రాజకుమార్, చిన్నకృష్ణుడు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిస్తాం

అనంతపురం అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ జెఎల్.మురళీధర్

ప్రజాశక్తి-అనంతపురం

హిందూపురం పట్టణ ప్రజల ఆర్థిక ప్రయోజనాల కోసం అర్బన్ బ్యాం క్ నిరంతరం కృషి చేస్తుందని అనంతపురం అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెఎల్. మురళీధర్ తెలిపారు. ఆయన గురువారం అర్బన్ బ్యాంక్ హిందూపురం శాఖను సందర్శించి బ్యాంక్ లావాదేవీలపై చర్చించారు. అలాగే బ్యాంకు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించడంతో పాటు ఖాతాదారులను కలిసి బ్యాంక్ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ ద్వారా సత్వరమే బంగారు లోన్లు, ఇంటి నిర్మాణాలు, కొనుగోలుకు, చిరు వ్యాపారులకు లోన్ సదుపా యం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు సిఇఒ విజయభాస్కర్, బోర్డు డైరెక్టర్లు చంద్రశేఖర్, సుం కర రమేష్, వడ్డే వెంకటాద్రి, మనీ, పాల్గొన్నారు.


హిందూపురంలో అర్బన్ బ్యాంకు శాఖను సందర్శించిన ఛైర్మన్

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

'జగనన్న ఆరోగ్య సురక్ష'లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మల్లాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

సిఎం జగన్ వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపా రు. నగరంలోని మారుతినగర్‌లో ఉన్న కేశవరెడ్డి స్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే అనంత పరిశీలించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని, అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ ద్వారా 3,256 వ్యాధులకు చికిత్స అందిస్తున్నా మని తెలిపారు. ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం చేపట్టామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవంబర్ 15వ తేదీ వరకు శిబిరాలు కొనసాగుతాయన్నారు. నగరంలో 42 ఆరోగ్యశ్రీ ఆస్పత్రులు ఉన్నాయని, వీటిపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు అనంత చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఎంహెచ్ఒ డాక్టర్ గంగాధర్‌రెడ్డి, కార్పొరేటర్లు రమాదేవి, అనిల్‌కుమార్‌రెడ్డి, సైఫుల్లాబేగ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, జెసిఎస్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : గ్రామీణ ప్రాంత ప్రజలకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా సత్వర సేవలు అందుతాయని, సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. మండల పరిధి లోని మల్లాపురం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్య బృందం 228 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కొండ య్య, తహశీల్దారు మారుతి, జడ్పిటిసి మల్లికార్జున, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, వైసిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రావులుడికి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్యాన్ని ప్రజల వద్దకు



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

చేర్చిన సిఎం జగన్, ఆరోగ్య సురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామాల్లోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కుల్లాయిస్వామి, తహశీల్దార్ నాగభూషణం, వైద్యులు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : 'జగనన్న ఆరోగ్య సురక్ష' ఓ బృహత్తర కార్యక్రమమని, ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వ రరెడ్డి సూచించారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో సర్పంచి శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో తహశీల్దార్ హరిప్రసాద్, ఇఒఆర్‌డి చంద్రమౌళి, అశోక్‌కుమార్, బెస్త, కమ్మ కార్పొరేషన్ల డైరెక్టర్లు రమణ, తేజోనాథ్, ఎంపిపి చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ, ఉపసర్పంచి వెంకటరెడ్డి, ఎంపిటిసి ఓబయ్య, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ వెంకటేష్ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి డి.సునీత, జడ్పిటిసి నీలం భాస్కర్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి, ఎంపిడిఒ తేజోష్ణ పాల్గొన్నారు. శిబిరంలో 136 మందికి పరీక్షలు చేసి 82 మందిని అనంతపురం ఆసుపత్రికి సిఫారసు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకట్‌రెడ్డి, మండల కన్వీనర్ అంకె నరేష్, భయపు రెడ్డి, ఎంపిటిసి నాగయ్య, చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రఘు, జనరల్ సర్జన్ శరత్ రెడ్డి, మండల వైద్యాధికారి శ్రీహర్ష, వినోద్ పాల్గొన్నారు.

నార్పల : 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎంపిడిఒ దివాకర్, తహశీల్దార్ హరికుమార్ తెలిపారు. మండల పరిధిలోని దుగుమర్రి గ్రామం లో 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో నార్పల, పప్పూరు పిహెచ్‌సిల వైద్యులు ప్రవీణ్‌కుమార్, రవిశంకర్, సూపర్‌వైజర్ శ్రీరాములు, ఎంపిహెచ్ఇఒ మల్లికార్జున, ఎఎన్ఎంలు, సచివాలయ, వైద్య సిబ్బంది, విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగనమల : 'జగనన్న ఆరోగ్య సురక్ష' దేశానికే ఆదర్శమని ఎపి రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ సిహెచ్ ప్రమీల పేర్కొన్నారు. మండల పరిధిలోని వెస్ట్ నరసాపురం గ్రామ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ నిర్మలకుమారి, తహశీల్దార్ ఈశ్వరమ్మ, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, సర్పంచి వెంకటరాము డు, మల్లికార్జున్‌రెడ్డి, ఎన్‌వి.నారాయణ, వీరాంజనేయులు, శ్రీనివాసులునాయక్, బండి లలిత, సూర్యనారాయణ, పాల్గొన్నారు



అనంతపురంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

పుట్లూరు : మండల పరిధిలోని కుమ్మనమల సచివాలయంలో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరంలో 107 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు. వీరిలో కొందరిని పరీక్షల కోసం వివిధ ఆసుపత్రులకు సిఫారసు చేసినట్లు వైద్యురాలు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ మోహన్‌కుమార్, స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శెట్టూరు : మండల పరిధిలోని బచ్చేహాల్లి గ్రామ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి కళావతి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య చికిత్సలు అందించారు.



బుక్కరాయసముద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

నేరాలు ఘోరాలు

అనుమానంతో భార్యను కడతేర్చిన భర్త

బెలుగుప్ప : అనుమానం పెనుభూతమై భార్యను భర్త కడతేర్చిన సంఘటన మండల పరిధిలోని గంగవరం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రామకృష్ణయ్య తెలిపిన వివరాల మేరకు.. గంగవరం ఎస్సీ కాలనీకి చెందిన రమేష్, అంజలి(25) దంపతులు కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారు. కొద్ది రోజుల నుంచి భార్యపై అనుమా నం పెంచుకున్న రమేష్ ఇదే విషయమై రోజూ గొడవపడే వాడు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి వారి మధ్య గొడవ చోటుచేసుకోగా క్షణికావేశంలో రమేష్ కర్రతో విచక్షణా రహితంగా కొట్టడంతో అంజలి అక్కడికక్కడే మృతి చెందింది. వారికి కొడుకు, కుమార్తె ఉన్నారు. అంజలి మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధుడు ఆత్మహత్యాయత్నం

గుత్తి : మండల పరిధిలోని అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన వృద్ధుడు ఓబుళయ్య గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఓబుళయ్య కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందినా వ్యాధులు నయం కాలేదు. వయో భారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది విషపు గుళికలు మింగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అనంతపురం ఆసుపత్రికి సిఫారసు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

దోపిడీ దొంగలు అరెస్టు

కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం-రాయదుర్గం జాతీయ రహదారిపై వెళు తున్న లారీలు, ఆటోలపై దాడి చేసి బీభత్సం సృష్టించిన దొంగలను గురువారం పోలీసులు పట్టుకున్నారు. కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు తెలిపిన వివరాలు.. బెళుగుప్ప మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన పాలడుగు విష్ణువర్ధన్, తొలుచూరు భరత్, మాల తేజ గురువారం తెల్లవారుజామున హైవేపై ప్రయాణిస్తున్న రెండు లారీలను ఆపి, వాటి అద్దాలు పగలకొట్టి వారి నుంచి రూ. 3,120 నగదును దోపిడీ చేశారన్నారు. బాధితులు డయల్ 100కు సమాచారం అందించడంతో స్పందించిన రాయదుర్గం, కళ్యాణదుర్గం రూరల్ సిఐలు యుగంధర్, సుధాకర్ రక్షక్ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు నరసాపురం-హులికల్లు గ్రామాల మధ్య ద్విచక్ర వాహనంపై వెళ్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

మట్కా నిర్వాహకులు అరెస్టు

అనంతపురం క్రైం : మట్కా నిర్వాహకులతో సహా 13 మంది బీటర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5,84,500 నగదు, 11 సెల్ ఫోన్లు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నారు. నగర డీఎస్పీ ప్రసాదరెడ్డి, వన్‌టౌన్ సిఐ రెడ్డప్ప ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అరెస్టైన వారిలో శ్రీనివాస గోవర్ధన రెడ్డి అలియాస్ గోపి, యు.పడిగప్ప అలియాస్ ఎర్రిస్వామి, బాషిణసినారాయణ, మండల శివయ్య, బుల్లె ఉదయ్ కుమార్, పఠాన్ బాబా ఫక్రుద్దీన్, కొత్తింటి రామచంద్ర, సాకే సుబ్రహ్మణ్యం, చాకలి చలపతి, కుందుర్తి రవికుమార్, తలారి శివ, రాప్తాడు అంజి, వడ్డే రామాంజనేయులు ఉన్నారు. కీలక మట్కా నిర్వాహకుల్లో 13 మందిని అరెస్టు చేసి వారి నుంచి భారీగా నగదు స్వాధీనం చేసుకున్న వన్ టౌన్ సిఐ రెడ్డప్ప, ఎస్ఐ పి.వెంకటేశ్వర్లు, వారి బందాన్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

పుట్లూరులో..

పుట్లూరు : మండలంలో ఆన్‌లైన్ ద్వారా మట్కా కార్యకలాపాలు సాగిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపా రు. ఓబుళాపురం గ్రామానికి చెందిన హరున్‌వలి, ఎగువపల్లికి చెందిన మసూద్ వలి, తాడిపత్రికి చెందిన అనీస్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బెల్లంఊట ధ్వంసం

అనంతపురం క్రైం : సెబ్ విభాగం పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో జిల్లా టాస్క్ ఫోర్స్ బందం, జిల్లా స్పెషల్ టీం, జిల్లా ఇంటెలిజెన్స్ టీం, బెలుగుప్ప, కళ్యాణదుర్గం పోలీసులు రామనేపల్లి, బెలుగుప్ప పరిసరాల్లో సారా తయారీ స్థావరాలపై సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన దాదాపు 1,160 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. నాలుగు కేసులు నమోదు చేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కనగానపల్లి : మండలంలోని నెమలివరం గ్రామానికి చెందిన వీరాంజనేయులు (33) గురువారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. గ్రామానికి చెందిన వీరాంజనేయులు గురువారం మధ్యాహ్నం మధ్యాహ్నం తన ఇంటి ముందర ఉన్న చెట్టు కొట్టుతుండగా చెట్టు పైభాగంలోని విద్యుత్‌వైరు తగిలి షాక్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ధర్మవరం టౌన్ : పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురంలో ఓ వ్యక్తి ఇంటిలో గురువారం సాయంత్రం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. లక్ష్మీచెన్నకేశవపురానికి చెందిన నూరుల్లా(45) కప్ బోర్డు పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే ఇంటిలో ఎవరూ లేనిసమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు నూరుల్లాను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. మృతునికి భార్య షమీమ్, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ముగ్గురికి తీవ్రగాయాలు

బత్తలపల్లి : మండల పరిధిలోని గుమ్మలకుంట బస్టాప్ సమీపంలో అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై గురువారం ఆటో, కారు ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులు తెలిపిన వివరాలు... ముదిగుబ్బ నుంచి అనంతపురం వైపు వస్తున్న ఆటోను బత్తలపల్లి నుంచి పత్యాపురానికి వస్తున్న మారుతి సుజికి కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముదిగుబ్బ మండలం రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన మల్లేసు, నాగేంద్రమ్మ, ఆటో డ్రైవర్ రామాంజనేయులు (అనంతపురం) తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు మరో ముగ్గురికి స్వల్పగాయా లయ్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో ఆర్టీటీ ఆసుపత్రికి తరలించారు.



ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్‌లో ఎరువులను పరిశీలిస్తున్న ఎడిఎ రవి

జిల్లాకు చేరిన ఎరువులు

అనంతపురం : జిల్లాకు అవసరమైన 2,700 మెట్రిక్ టన్నుల ఎరువులు గురువారం ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్‌లో ఉన్న పాయింట్ చేరినట్లు అనంతపురం వ్యవసాయ డివిజన్ ఎడిఎ ఎం.రవి తెలిపారు. అందులో యూరియా 906. 300 మెట్రిక్ టన్నులు, డిఎపి 695.900 మెట్రిక్ టన్నులు, 20:20:0:13 ఎరువు 249.300 మెట్రిక్ టన్నులు, సింగల్ సూపర్ సూపర్ ఫాస్ఫేట్ - పి- 63.850 మెట్రిక్ టన్నులు వచ్చిందని, వీటిని గోదాముకు తరలించినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వీటిని ప్రయివేటు డీలర్లు, సొసైటీలకు సరఫరా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నవంబర్ 5న గుత్తి టౌన్ బ్యాంకు ఎన్నికలు

గుత్తి : 'ది గుత్తి కోఆపరేటివ్' టౌన్ బ్యాంకు పాలకవర్గం ఎన్నికకు నవంబర్ 5వ తేదీ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల ప్రత్యేకాధికారి బండి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని ది గుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంకులో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకుకు సంబంధించి 5 వేల మంది ఓటర్లు ఉన్నారని, జాబితాను పరిశీలించి అనర్హులను తొలగించి అర్హులతో కూడిన ఓటర్ల జాబితాను ప్రకటిస్తామన్నారు. ఈ నెల 23వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందన్నారు. 26న స్క్రూట్నీ, 27న విత్ డ్రా ఉంటుందన్నారు. నవంబర్ 5న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించి మరుసటి రోజు ఓట్లు లెక్కిస్తారన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ జిలానీ పాల్గొన్నారు.

సాధారణ బీమాపై అవగాహన

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డా. రఘురామ్మూర్తి అధ్యక్షతన సాధారణ బీమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ బీమా సంస్థ డివిజనల్ మేనేజర్ ఓబుళపతి జీవిత బీమా, బీమాయేతర పాలసీలు, సాధారణ ఇన్సూరెన్స్, పాలసీ తీసుకున్న వ్యక్తి నిర్దిష్ట కారణాల వల్ల నష్టపోయిన పక్షంలో పరిహారం పొందేందుకు పాలసీలు ఎలా ఉపయోగపడతాయో అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహులు, అధ్యాపకులు ఫరీషా పిర్దోష్, రాధాకృష్ణ, వినోద్ కుమార్, పాండురంగ, కామర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్రెల దొంగలపై చర్యలు తీసుకోండి

ఉరవకొండ : వజ్రకరూరు మండల పరిధిలోని కమలపాడు గ్రామ సమీపంలో గత నెల 25వ తేదీ రాత్రి అక్కడ కాపలా ఉన్న వెంకటేశు, సురేష్, రామప్ప 7 గొర్రెలను మాయం చేశారని వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తట్రకల్లు గ్రామానికి చెందిన కురుబ తిప్పయ్య, పందికుంట గ్రామానికి చెందిన రంగరాజులు గురువారం సిఐ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితులు మాట్లాడుతూ ఇప్పటికే వజ్రకరూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అందరూ కలిసి గొర్రెలు మేపు కునేవారమని, ఆ రోజు తాము గొర్రెలు మేపడానికి వెళ్లకపోవడంతో తమ గొర్రెలను మాయం చేశారని వాపోయారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి చోరీ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వైఎస్‌ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

ఉరవకొండ : విడపనకల్లు గ్రామానికి చెందిన మాల రామచంద్ర మృతి చెందడంతో అత డి భార్య సులోచనకు గురువారం వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద వైసిపి నాయకులు గిరిబాబు, సచివాలయ సిబ్బంది రూ. 10 వేలు అందజేశారు.

మహాయజ్ఞంలా ఆధునిక సమగ్ర భూ రీసర్వే : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తాడిపత్రి

పట్టణ ప్రాంతాల్లో స్థిరాస్తుల సర్వే చేపట్టిన ఆధునిక సమగ్ర భూ రీసర్వే జగనన్న చేపడుతున్న మహా యజ్ఞం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ రవితో కలిసి పట్టణ పరిధిలో వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలు విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా ఎంతో కాలంగా ఉన్న భూ, ఆస్తి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజల భూములు, ఆస్తుల రక్షణ కోసం వందేళ్ల తర్వాత వైసిపి ప్రభుత్వం చేపడుతున్న మహాయజ్ఞం ఈ సర్వే అన్నారు. రెవెన్యూ, సర్వే భూ రికార్డుల శాఖ, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంయుక్త భాగస్వామ్యంతో భూముల సమగ్ర రీసర్వే చేపడుతున్నట్లు తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో రీసర్వే ఉచితంగా భూరక్ష హద్దు రాళ్లు, ప్రతి ఆస్తికి ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం అందజేస్తామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనే స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ సౌకర్యం, ఈ సర్వే ద్వారా ప్రతి భూకమతానికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ శాఖలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు గంగులకుంట కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పట్టణ భూ సర్వే కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి

'హలో మాదిగ-చలో అలంపూర్' వాల్‌పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-శింగనమల

అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన 'హలో మాదిగ-చలో అలంపూర్' పాదయాత్ర వాల్‌పోస్టర్‌ను గురువారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ నాయకుడు చిన్న జలాలపురం ఓబులేసు మాట్లాడుతూ ఎస్సీ జాబితాలో ఉండే 59 కులాలను ఎ, బి, సి, డిలుగా వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ చేప ట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బండారు కదిరప్ప, పుల్లప్ప, రాజు, వెంకటేశులు, నాగేష్, శ్రీరాములు, బండారు నాగరాజు, రామాంజనేయులు, శ్రీపురం వెంకటేశు లు, రెడ్డప్ప, బండారు శ్రీనివాసులు, పాల్గొన్నారు

రాయదుర్గం : మందకృష్ణ మాదిగ అక్టోబర్ 7వ తేదీ చేపట్టనున్న 'హలో మాదిగ-చలో అలంపూర్' పాదయాత్ర వాల్‌పోస్టర్లను పట్టణంలోని



శింగనమలలో వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ఆర్అండ్‌బి అతిథి గృహం ఆవరణలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెన్నప్ప, డి.హీరేహాల్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, నాయకులు రాము, తిప్పేస్వామి, వన్నూరుస్వామి, మనోహర్, ఏసేపు శ్యామ్, రామకృష్ణ, చిరంజీవి పాల్గొన్నారు.

సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం

60 ఏళ్లు నిండిన వృద్ధులకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక షష్టి పూర్తి కార్యక్రమం ఏర్పాటు చేయ డం అభినందనీయమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నవంబర్ 2వ తేదీ నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న బల్లా కన్వెన్షన్ హాలులో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక షష్టి పూర్తి కార్యక్రమా నికి సంబంధించిన వీడియోను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మానవ సంబంధా లు మనీ సంబంధాలుగా మారిన నేటి సమాజంలో సాయి ట్రస్ట్ ఇటువంటి కార్యక్ర మాలు ఏర్పాటు చేసి సామాజిక బాధ్యత పెంచడం గొప్ప విషయమన్నారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయికుమార్ మాట్లాడుతూ అంతర్జా తీయ వయో వృద్ధుల మహోత్సవం సందర్భంగా వృద్ధుల జీవితంలో మరపురాని ఘట్టంగా ఉండేలా ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 ఏళ్ల పైబడిన వారికి సామూహిక షష్టిపూర్తి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు 87123 45520, 96667 56921 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

'టు-పే' సేవలు కొనసాగించాలి

రాయదుర్గం : స్థానిక ఆర్‌టిసి డిపోలో 'టు-పే' కార్గో సేవలను కొనసాగించాలని స్థానిక రెడీమేడ్ గార్మెంట్ ఓనర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు గురువారం అసోసియేషన్ అధ్యక్షులు టంకశాల హనుమంతు, ప్రతినిధులు శివ, మురళి, శ్రీనివాసులు, తదితరులు డిపో మేనేజర్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. హనుమంతు మాట్లాడుతూ రాయదుర్గం నుంచి గార్మెంట్ ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా రవాణా అవుతున్నాయన్నారు. రెండు నెలల క్రితం వరకూ 'టు-పే' సేవలు ఉండగా ప్రస్తుతం పెయిడ్ సేవలుగా మార్చారని, దీంతో రవాణా ఛార్జీలు భారంగా మారాయన్నారు. కావున 'టు-పే' సేవలను కొనసాగించాలని, లేనిచో ప్రయివేటు రవాణాను ఆశ్రయిస్తామన్నారు. స్పందించిన డిపో మేనేజర్ ఉన్నతాధికాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



నార్పలలో కూల్చివేసిన భవనాలను పరిశీలిస్తున్న ఆలం నరసానాయుడు

నార్పలలో భవనాల కూల్చివేత దారుణం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు

ప్రజాశక్తి-నార్పల

నార్పలలో ఇళ్లు, భవన సముదాయాల కూల్చివేత దారుణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా నార్పలలో రోడ్డుకు ఇరువైపులా కూల్చిన ఇళ్లను గురువారం ఆయన పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లు, వ్యాపార సముదాయాలను కూల్చి వేయడం అన్యాయమన్నారు. కూల్చిన శిథిలాలను తక్షణమే తొలగించి ఇళ్ల ముందు డ్రైనేజీ కాలువను నిర్మించి నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిట్టు రంగారెడ్డి, కన్వీనర్ ఎర్రి నాగప్ప, చంద్రబాబు, బోరు నాగర్జున, వెంకటనారాయణరెడ్డి, పిఎల్.లక్ష్మిరాయణ, కుళ్లాయప్ప, నాగభూషణ, రాజగోపాల్, నాగేష్, లోకనాథ్‌రెడ్డి, రమణ, అంకన్న, మహేష్, హరీష్, గణేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

8న అనంతలో వైసిపి 'ధర్మసంకల్ప సభ'

ప్రజాశక్తి-ఉరవకొండ

అవినీతిలో నిండా మునిగిన టిడిపి అధినేత చంద్రబాబు కోసం ఆ పార్టీ శ్రేణులు దీక్షలు, ఆందోళనలు చేయడం సిగ్గుచేటని వైసిపి నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఎంపిపి చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు అవినీతిని ప్రజలకు వివరించేందుకు ఈ నెల 8వ తేదీ అనంతపురం నగరం లోని సప్తగిరి సర్కిల్‌లో 'ధర్మ సంకల్ప సభ' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఎంపిలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొంటారని కావున పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, జెసిఎస్ పట్టణ కన్వీనర్ ఆసిఫ్, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ మీరంబాషా, కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ నేత చంద్రబాబు

ప్రజాశక్తి-నార్పల

దేశం గర్వించదగ్గ రాజకీయ నాయకు డు టిడిపి అధినేత చంద్రబాబు అని రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం వెంకట నరసానా యుడు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ స్థానిక పార్టీ కార్యాలయం వద్ద 'ఆలం' ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక రిలే నిరాహార దీక్షలు 23వ రోజుకు చేరుకున్నాయి. ఆలం నరసా నాయుడు మాట్లాడుతూ సిఎం జగన్ కక్ష సాధింపు లో భాగంగానే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. వైసిపి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదన్నారు. ఇసుక, లిక్కర్ మాఫియా, భూ దందాలు, మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వెనకడుగు వేయ మని, చంద్రబాబు విడుదల అయ్యే వరకూ దీక్షలు కొనసాగుతా యన్నారు. దీక్షలో సీనియర్ నాయకులు కేశన్న, మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, పిట్టు రంగారెడ్డి, చంద్రబాబు, పిఎల్ లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, పప్పూరు సత్తి, బండ్లపల్లి సర్పంచి వెంకటనారాయణమ్మ, బోరు నాగార్జున పాల్గొన్నారు.


బెలుగుప్ప : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండల పరిధిలోని గుండ్లపల్లి వేదవతి కాలువలో టిడిపి జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున ఆధ్వర్యంలో నాయకులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిం చారు. మల్లికార్జున మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో బంధించారన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, తిమ్మప్ప, తిప్పేస్వామి, ఎర్రిస్వామి, అంగడి శ్రీరాములు, బైనే నారాయణస్వామి, పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా స్థానిక రాయదుర్గం రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయ కులు మోరేపల్లి మల్లికార్జున, ఆర్‌జి శివశంకర్, రామ్మోహన్‌చౌదరి, శ్రీనివాసరెడ్డి, పాపంపల్లి రామాంజనేయులు, జిపి.నారాయణ, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాచేపల్లి, మట్లగొంది గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాసుల చంద్రమోహన్, రాచేపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి, మట్లగుంది పుల్లయ్య, రమేష్, ఆదినారాయణ, వెంకట స్వామి, కొయ్యగుర పెద్దన్న, మొండిపోగుల ఎర్రిస్వామి, శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గంలో అర్ధనగ్నంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉన్నం, నాయకులు



నార్పల దీక్షలో మాట్లాడుతున్న ఆలం నరసానాయుడు



గుండ్లపల్లి వేదవతి కాలువలో టిడిపి నాయకుల అర్ధనగ్న ప్రదర్శన

వైసిపి మండల కన్వీనర్‌గా నగేష్

శింగనమల : మండల వైసిపి కన్వీనర్‌గా పట్నం నగేష్ రెండోసారి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వైసిపి మండల కన్వీనర్ల చేత గురువారం అనంతపురం నగరంలోని వైసిపి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అందులో భాగంగా నగేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే పద్మావతి, ప్రభుత్వ విద్యాసల హాదారు ఆలూరి సాంబశివరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ఆశీస్సులతోనే తనకు రెండోసారి అవకాశం దక్కిందని పట్నం నగేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈకెవైసి తప్పనిసరి : ఎఒ

శింగనమల : మండల వ్యాప్తంగా ఉన్న రైతులు రైతు భరోసా కేంద్రంలో తప్పనిసరిగా ఈకెవైసి చేయించు కోవాలని ఎఒ అన్వేష్‌కుమార్ సూచించారు. ఎఒ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకూ 21,212 ఎకరాలకు సంబంధించి 7,122 మంది రైతులు ఈ పంట నమోదు చేయిం చుకున్నారన్నారు. ఇందులో ఇప్పటివరకూ 1,798 మంది రైతులు మాత్రమే ఈకెవైసి చేసుకున్నా రన్నారు. ఈ పంట నమోదు, ఈకెవైసికి ఈ నెల 8వ తేదీ వరకూ గడువు ఉందని, పెండింగ్ రైతులు ఆర్‌బికె సిబ్బందిని సంప్రదించి క్రాప్ బుకింగ్, ఈ కెవైసి చేయించు కోవాలని ఎఒ తెలిపారు.